


# గుణపాఠం

**పి.శ్రీనివాసు**

నాగలింగం వరండాలో కుర్చీలో కూర్చుని పేపర్ చదువుకుంటున్నాడు.

"ఏవండీ.... వంటింట్లోంచి కేక వినిపించింది. భార్య శాంతమ్మ పిలుస్తున్నట్లుంది అనుకుంటూ లోపలికి వెళ్లాడు.

"ఏమిటలా దేభ్యం మొహం వేసుకుని నిలబడ్డారు? అబ్బాయి పెళ్ళి గురించి ఏమయినా ఆలోచించారా? మీకసలు దాని గురించిన ధ్యాసే లేదు" అంది శాంతమ్మ.

"ఆ.... ఏదీ మీ అన్నయ్య చెప్పిన సంబంధమేనా?" అడిగాడు.

"అనండనండి. మా పుట్టింటి వాళ్ళంటే మీకెప్పుడూ చిన్న చూపే" అని కళ్లొత్తుకుంది శాంతమ్మ.

"మీ అన్నయ్యని నేనేమీ అనలేదు లేవే, అమ్మాయిని చూడటానికి రెండు రోజుల్లో వస్తున్నామనీ, పెళ్లి చూపులకి ఏర్పాట్లు చెయ్యమనీ నిన్ననే ఉత్తరం వ్రాశాను రామనాధం గారికి. అబ్బాయికి కూడా ఫోన్ చేశాను. రేపు ఉదయం వస్తానని చెప్పాడు, అన్నాడు.

"పోన్లెండి కాపురానికొచ్చిన ఇన్నేళ్లకైనా ఒక మంచి పని చేశారు" అంది శాంతమ్మ.

"వెళ్లేటపుడు మా అన్నయ్యనీ, అమ్మాయిని అల్లుడినీ కూడా రమ్మందాం. ఎలాగూ ఊళ్లోనే ఉన్నారుగా" అంది.

"అంతేనా ఇంకెవరైనా ఉన్నారా?" అనబోయి ఊరుకున్నాడు.

* * *

రండి బావగారూ, రండమ్మా వదినగారూ అంటూ సాదరంగా ఆహ్వానించాడు రామనాధం. రా బాబూ అని ప్రత్యేకంగా ఆహ్వానించాడు.

"ఏమిటి అప్పుడే వరసలు కలిపేస్తున్నారు. పెళ్ళి అయిపోయిందనుకుంటున్నారా" అంటూ కళ్లెర్రజేసింది శాంతమ్మ.

"ఏమీ అనుకోవద్దన్నట్లుగా కళ్లతో సైగ చేశాడు నాగలింగం రామనాధం వైపు చూసి.

"ఆటోలో వచ్చారా బావగారూ" అన్నాడు రామనాధం తమ్ముడు కృష్ణమూర్తి.

"కొన్ని వేలు ఖరీదు చేసే ఆటో ఏం ఖర్మ, కొన్ని లక్షలు ఖరీదు చేసే బస్‌లోనే వచ్చాం" అంది శాంతమ్మ.

కాఫీ, ఫలహారాలు అయ్యాయి. పెండ్లి కుమార్తెను తల్లి, పిన్ని తీసుకు వచ్చి చాప మీద కూర్చోబెట్టారు. గంధం రంగు పట్టుచీర, అదే రంగు జాకట్టు ఆమె శరీర ఛాయలో పోటీపడుతున్నాయి. కుందనపు బొమ్మలా ఉంది శ్రావ్య.

"ఎంతవరకు చదువుకున్నావమ్మా" అని ప్రశ్నించాడు నాగలింగం.

"ఎం.ఎ. ఎకనామిక్స్ అండి" అంది.

"వంట వచ్చా అమ్మాయి నీకు? ఎందుకంటే పెద్ద పెద్ద చదువులు చదివినవాళ్లు వంట చెయ్యరు" అంది శాంతమ్మ.

"వంట చెయ్యగలదండి" చెప్పింది తల్లి అన్నపూర్ణ.

"సంగీతం కూడా వచ్చు కదా! నీకు" అంది అతని అక్క.

"ఆ వచ్చండి" అని చెప్పింది.

"పేరుకు తగినట్లే శ్రావ్యంగా పాడుతుందమ్మా మా అమ్మాయని చెప్పుకోవడం కాదు గానీ" అంది అన్నపూర్ణ.

"కుట్లు, అల్లికలు అవీ ఏమయినా...?"

"ఇంతకీ ఆ అమ్మాయిని చేసుకునేది నువ్వా, మీ తమ్ముడా" అని భార్యని చిన్నగా కసిరాడు ఆమె భర్త మురళి.

అల్లుడిని ఏమీ అనలేక ఊరుకుంది శాంతమ్మ. అమ్మాయిని పదిమందిలో అవమానించాడన్న కోపం మనసులో ఉన్నా.

"మీకు అభ్యంతరం లేకపోతే ఒక పాట.... ఐ మీన్ త్యాగరాజ కీర్తన పాడతారా" అన్నాడు పెళ్ళి కొడుకు రాజేష్.

"ఎందరో మహానుభావులు.... అందరికీ వందనములు" పాడింది.

* * *

"మీ అమ్మాయి మా అందరికీ నచ్చింది! జాతకాలు కూడా కలిసాయి రెండు రోజులలో మిగిలిన విషయాలు మాట్లాడుకోడానికి రండి." అని పెళ్ళి వారు ఉత్తరం వ్రాశారే అని భార్యతో చెప్పాడు.

"ఒక్కగా నొక్క కూతురు. సాధ్యమైనంత వరకు వాళ్ళు అడిగిన వాటికి ఒప్పుకుందాం. ఏ లోటూ చెయ్య వద్దు" అంది అన్నపూర్ణ.

* * *

నిశ్చితార్థం ఎంతో వైభవంగా జరిగింది. నిశ్చితార్థమే ఇంత వైభవంగా చేశాం. పెళ్లి కూడా ఎంతో ఘనంగా చేస్తాం అక్కయ్య గారూ అన్నాడు కృష్ణమూర్తి.

పెళ్లి బట్టలు తీసుకుని శ్రావ్య, ఆమె తల్లి ఇంటికి వస్తుండగా వెనుక నుండి రేష్‌గా వచ్చిన స్కూటర్ శ్రావ్యను ఢీ కొట్టింది. క్రింద పడిపోయిన శ్రావ్య వెంటనే లేవలేకపోయింది. చుట్టు ప్రక్కల వారి సాయంతో హాస్పిటల్‌కి తీసుకెళ్లింది ఆమె తల్లి. ఎక్స్‌రే తీసి, మోకాలికి ఫ్రాక్చర్ అయిందనీ, సిమెంట్ బ్యాండేజ్ వేశారు. 6 వారాల పాటు బెడ్ మీద నుంచి లేవకూడదనీ, పూర్తి రెస్ట్ అవసరమని చెప్పాడు డాక్టర్.

మరో నెల రోజుల్లో ముహూర్తం ఉందనగా ఇలా జరిగిందేమిటని తల్లీ, తండ్రీ చాలా బాధపడ్డారు.



## లావయిన సమీర

మంచి చిత్రాల్లో ఆఫర్స్ అన్నీ తిరస్కరించి సల్మాన్ సోదరుడు సొహైల్‌ఖాన్‌తో నటించిన 'మైనే దిల్ తుఝుకో దియా' ఫ్లాప్ అవడంతో సమీరా భారతదేశంలోని ప్రేక్షకులకు లావుగా ఉన్న హీరోయిన్లు మాత్రమే నచ్చుతారు అని విపరీతంగా తిండి తిని లావుగా తయారైంది. తన స్థానం ఏమిటో తెలుసుకుని షకీలా మాదిరిగా సెక్సీ డాన్స్‌లకు పరిమితం అయ్యే ప్రయత్నం చెయ్యడం మంచిదేనని బాలీవుడ్ నిర్మాతలు అంటున్నారు.

విషయాన్ని తెలియచేస్తూ, ముహూర్తం వాయిదా వేయించి మరో ముహూర్తం పెట్టించమని వియ్యాల వారికి ఉత్తరం వ్రాశాడు రామనాథం.

* * *

"ఒంటి కాలి మీద లేచింది శాంతమ్మ. కుంటిదాన్ని చేసుకుని మావాడు జీవితాంతం బాధపడాలా, ముహూర్తం వాయిదా వెయ్యడం కాదు, సంబంధమే క్యాన్సిల్ చేసుకుంటామని ఉత్తరం వ్రాయండి" అంటూ రంకెలేసింది.

"నిశ్చితార్థం జరిగిన తర్వాత సంబంధం క్యాన్సిల్ చేసుకుంటామనడం భావ్యం కాదే శాంతా, అలా అంటే ఆ పిల్లకి ఈ జన్మలో మళ్లీ పెళ్లి అవడం కష్టం. ఒకవేళ పెళ్లి అయిన తర్వాత జరిగితే ఏం చేసేదానివి" అన్నాడు నాగలింగం.

"ఈ మెట్ట వేదాంతం నా దగ్గర కాదు. మీరు రాయకపోతే నేనే రాస్తాను. కార్డు తెచ్చి నా మొహాన పడేయండి" అని గుడ్లురిమింది.

"హుం నీకు శాంతమ్మ అని పొరబాటున పెట్టారు నీ వాళ్ళు" అనుకున్నాడు మనసులో.

* * *

శాంతమ్మ అన్నగారు రామచంద్రం వచ్చి విషయం చెప్పాడు రామనాథంతో చెల్లెలికి తగిన అన్నగారు రామచంద్రం.

"మీరు అలా అనడం భావ్యం కాదు అన్నగారూ, అక్కయ్యగార్కి నచ్చ చెప్పాల్సింది పోయి మీరు కూడా ఇలా మాట్లాడటం పద్ధతిగా లేదు. నిశ్చితార్థం జరిగాక మీరిలా అంటే మా పరిస్థితి ఏమిటి? మీరు కూడా మరొక్కసారి ఆలోచించండి" అన్నాడు రామనాథం.

"మా చెల్లెలు అన్న దాంట్లో తప్పేం లేదండీ. ఆవిడ మాటే మా బావ మాటకూడా" అని విసవిసా వెళ్లిపోయాడు రామచంద్రం.

విషయం తెలిసిన రాజేష్, మురళి, సుందరి శాంతమ్మకు తెలియకుండా శ్రావ్యను చూడటానికి వచ్చారు.

రామనాథం రాజేష్ చేతులు పట్టుకుని "బాబూ ఇవి చేతులు కావు, నిశ్చితార్థం జరగకముందు ఈ సంఘటన జరిగి ఉంటే, మా ఖర్మ అనుకునే వాళ్లం. అమ్మాయి కోలుకున్నాక మరో సంబంధం చూసి ఉండేవాళ్లం. మీ అమ్మ, మీ మావయ్య పాత కాలపు మనుషులు. నువు చదువుకున్న వాడివి. కాబట్టి మరొకసారి ఆలోచించు. అంతా నీ చేతుల్లో ఉంది" అన్నాడు.

రాజేష్ శ్రావ్యతో మాట్లాడి "కొద్ది రోజులు ఓపిక పట్టండి. మనమంతా నిమిత్తమాత్రులం" అన్నాడు.

"ఏం వేదాంతమో, ఆయినా తల్లి చాటు బిడ్డ కదా!" అనుకున్నారు రామనాథం, అన్నపూర్ణ.

* * *

"ఇదిగో శాంతా, అల్లుడు ఉత్తరం వ్రాశాడు. అమ్మాయికి ఎబార్షన్ అయిందట. మనం వెంటనే బయలుదేరదాం అన్నాడు." నాగలింగం.

* * *

"మంచం మీద నీరసంగా పడుకుని ఉంది సుందరి. శాంతమ్మ ఆమెను చూసి బావురుమంది. మరో రెండు నెలల్లో కాన్పు వస్తుందనుకుంటే ఇలా జరిగిందేమిటమ్మా" అని అంది కళ్లు తుడుచుకుంటూ.

"మీ అల్లుడు గార్కి ట్రాన్స్‌ఫర్ అయింది కదా! ఊరు వెళ్లడానికి సామానంతా సర్దే సరికి కళ్లు తిరిగి నీరసం వచ్చింది. కళ్లు తిరిగి పడ్డాను. అంతే కాకుండా రెండు రోజులు సరి అయిన తిండి కూడా లేదు." అని చెప్పింది సుందరి తల్లితో.

"మావయ్యగారూ ఒకసారి ఇలా వస్తారా?" అన్నాడు మురళి.

"ఏమిటి బాబూ" అంటూ అతని వెనకే బయటకి నడిచాడు రామనాథం. శాంతమ్మ భర్తను అనుసరించింది.

"మీ అమ్మాయి పడిపోయినపుడు పొత్తి కడుపుకి దెబ్బ బలంగా తగిలిందట. గర్భ సంచి



తీసేశారు. సంసారానికి కూడా పనికిరాదట. మీ అమ్మాయిని మీరు తీసుకెళ్లిపోండి. నేను మరో పెళ్లి చేసుకుంటాను." అన్నాడు మురళి.

"అదేమిటి బాబూ అమ్మాయి ఈ పరిస్థితిలో ఉండగా నువ్వు అనాల్సిన మాటేనా ఇది. అమ్మాయి జీవితం ఏమయిపోవాలి? ఒక్కసారి ఆలోచించు బాబూ" అంది శాంతమ్మ.

"నేను ఆలోచించాల్సినది ఏమీ లేదు. నేను చెప్పాల్సింది చెప్పాను అంతే" అన్నాడు.

"అల్లుడు గారికి మీరయినా చెప్పండి" అంది భర్తతో శాంతమ్మ.

"నేను మటుకు ఏం చెబుతానే, వాళ్లతో సంబంధం క్యాన్సిల్ చేసుకుంటానని నువ్వు అన్నప్పుడు నేనేం మాట్లాడలేదు. ఇపుడు మాత్రం ఏం మాట్లాడగలను." అని తన నిస్సహాయతను వ్యక్తం చేశాడు నాగలింగం.

"వాళ్ల అమ్మాయి కొద్ది రోజుల్లో మళ్లీ కోల్కుంటుంది. మామూలుగా నడవగల్లుతుంది. అయినా సరే, నిశ్చితార్థం జరిగిన సంగతి కూడా మీరు మర్చిపోయి సంబంధం క్యాన్సిల్ చేసుకున్నారు. కాని మీ అమ్మాయి పరిస్థితి ఏమిటి? నేను మళ్లీ చెప్పాల్సిన పనిలేదు. కానీ ఇలాంటి మనిషిని కూర్చోబెట్టి పోషించాల్సిన అవసరం అంతకన్నా లేదు. అయినా మీరు ఇంతగా చెబుతున్నారుగాబట్టి, ఒక్క మాట చెబుతున్నాను. మీ అమ్మాయి రెండు నెలల్లో కోలుకుంటుంది. అంతవరకు నేను చూస్తాను. ఆ తర్వాత మాత్రం మీరు తీసుకెళ్లిపోండి. మీరు తీసికెళ్ళకపోతే నేనే తీసుకు వచ్చి దిగ బెడతాను." అన్నాడు నిర్మొహమాటంగా.

* * *

## పాపం రవీనా!

'ఆంఖే' చిత్రం కోసం ముందుగా రవీనా టాండన్‌ను బుక్ చేసుకున్నారు. హీరోగా ఆమె మాజీప్రియుడు అక్షయ్‌ఖన్నాను పెట్టుకుందామనుకుంటే, రవీనా యాక్ట్ చేస్తే సినిమాలో నేను యాక్ట్ చెయ్యనని అక్షయ్ కుమార్ అన్నాడు. దీనితో రవీనా నుంచి ఆ రోల్ సుస్మితకు వెళ్ళిపోయింది. ఒకప్పటి ప్రియుడు అక్షయ్ ఇచ్చిన షాక్‌తో రవీనాకి తలతిరిగింది. (పాపం రవీనా!)

విషయం తెల్సిన అన్నపూర్ణ, రామనాథం నాగలింగం ఇంటికి వచ్చారు.

"అక్కయ్య గారూ మీ అమ్మాయి ఈ పరిస్థితిలో ఉండగా మేం మాట్లాడకూడదు కానీ, మరొక్కసారి ఆలోచించండి. ఇప్పుడు అమ్మాయి బాగా కోలుకుంది. బాగా నడుస్తోంది." అన్నాడు రామనాథం.

"మా యందు దయ ఉంచి మా అమ్మాయి పరిస్థితి ఆలోచించండి వదినగారూ!" అంది అన్నపూర్ణ.

"అవునే, వాళ్లిద్దరూ చెప్పింది సబబుగానే ఉంది. మనం ఈ సంబంధం ఒప్పుకుంటే అల్లుడు మనసు మారుతుందేమో, నువ్వు ఊఁ అంటే నేను కూడా అల్లుడితో మాట్లాడతాను అన్నాడు" నాగలింగం.

"సరే మీరు ఇంతగా చెబుతున్నారు కాబట్టి ఒక్క షరతు" అంది శాంతమ్మ.

"ఒక్క షరతు కాదు వెయ్యి షరతులైనా పెట్టండి మా శక్తి వంచన లేకుండా చేస్తాం" అన్నారు దంపతులిద్దరూ.

"పెళ్లి కనీ వినీ ఎరుగని రీతిలో నభూతో, నభవిష్యత్ అన్నట్లుగా వైభవంగా చెయ్యాలి. ముందు అనుకున్నట్లుగా 2 లక్షల కట్నం కాక మరో 2 లక్షలు ఇవ్వాలి. ఆడబడుచులాంఛనాల కింద మరో ఏభై వేలు మొత్తం లక్ష రూపాయలివ్వాలి. మా ఖర్చులు కూడా మీరే భరించాలి. ఉదయం టిఫిన్లు ఇడ్లీ, పెసరట్ ఉప్మా, పూరి కూర, గారి సాంబారు ఉండాలి. భోజనంలో నాలుగు రకాల స్వీట్లు, నాలుగు కూరలు, దోసావకాయ, గోంగూర పచ్చడి, కందిపొడి, కొబ్బరి కాయ పచ్చడి, అన్ని కూరలు వేసిన సాంబారు, రసం, చాకుతో కోసినా తెగనంత గట్టిగా ఉండే గడ్డ పెరుగు వెయ్యాలి. తాగడానికి బిస్లరీ వాటర్ అమర్చాలి. మధ్యాహ్నం మిక్చర్, కారం బూంది, వేయించిన జీడి పప్పు, బూందీ లడ్డూ, మైసూర్ పాక్, గులాబ్ జామూన్, బెంగాలీ రసగుల్లా ఇవన్నీ మీరు ఎలాగూ ఏర్పాటు చేస్తారు. ఏదో నా చాదస్తం కొద్దీ చెబుతున్నాను గానీ. అత్తగారి లాంఛనాల కింద ఏభై వేలు మాత్రం ఇవ్వండి. ఇదొక్కటే నేను నోరు తెరిచి అడిగింది." అంది శాంతమ్మ.

"మిగిలినవన్నీ నోరు మూసుకుని అడిగావేమిటే" అన్నాడు భర్త.

* * *

మరో 15 రోజులకి ముహూర్తం కుదిరింది. సుందరి ఇంకా కోలుకోలేదు. నాగలింగం అల్లుడి దగ్గరకి స్వయంగా వెళ్లి శుభలేఖ ఇచ్చాడు. "బాబూ వాళ్లతో సంబంధం కుదుర్చుకున్నాం. మరి మా అమ్మాయి పరిస్థితి మరొకసారి ఆలోచించు ఆడపిల్ల తండ్రిని కదా ఎంతైనా" అన్నాడు.

"మీరేం వర్రీ కాకండి మావయ్యగారూ, అంతా సవ్యంగా జరుగుతుంది. పెళ్లికి, వీలయితే వస్తాం. మీరు నిశ్చింతగా ఉండండి. పెళ్లి పనుల్లో సంతోషంగా పాల్గొనండి" అని భరోసా ఇచ్చాడు.

తృప్తిగా వెనుదిరిగాడు నాగలింగం.

* * *

పెళ్లికి రెండు రోజుల ముందరే విచ్చేసారు మగ పెళ్లి వారు. ఆ రెండు రోజులూ వాళ్లకి ఏ

## మరో మిస్ ఇండియా

మిస్ ఇండియా నేహా ధూపియా ఆశలు ఎట్టకేలకు ఫలించాయి. 'పోలీస్ ఫోర్స్' అనే చిత్రంలో నేహా అమితాబ్, అక్షయ్‌కుమార్, సునీల్‌శెట్టితో నటిస్తోంది. ఈ చిత్రంలో పవర్ ఫుల్ రోల్లో చాందినీబార్ గర్ల్ టబూ హీరోయిన్‌గా నటిస్తోంది.





లోటూ లేకుండా అన్నీ అమర్చారు.

రంగు రంగుల దీపాలతో కళ్యాణ మంటపం ధగ ధగ లాడింది. డబ్బు మంచి నీళ్లలా ఖర్చయింది. ఎంతో వైభవంగా వివాహం జరిగింది. ఉదయం ముహూర్తం. ఒక ప్రక్క పెళ్లి జరుగుతుంటే మరో ప్రక్క పెళ్లి వారు ఫలహారాలు కానిచ్చారు. కళ్యాణ ఘట్టం పూర్తయింది.

మధ్యాహ్నం భోజనానికి కూర్చున్నారు. శాంతమ్మ అడిగినట్లే భోజనంలో అన్నీ అమర్చారు 4 కూరలు, 4 స్వీట్లు బిస్లరీ వాటర్‌తో సహా.

భోజనాలు పూర్తయ్యాయి.

చేతులు కడుక్కోవడానికి బయటకు వెళ్లారు. నీళ్ల డ్రమ్ములు ఖాళీగా వెక్కిరించాయి మగ పెళ్లి వారిని. కుళాయిలు తిప్పి తేవాటిలోంచి కూడా నీళ్లు రాలేదు. కొంతమంది వెళ్లి శాంతమ్మతో చెప్పారు. రామనాథం మీద మండిపడింది శాంతమ్మ. మమ్మల్నింత అమర్యాద చేస్తారా? మీరిలాంటి వాళ్లని తెలిసుంటే నేనసలు ఈ సంబంధం వచ్చినా ఒప్పుకునే దానిని కాదు. అంటూ రంకెలేసింది.

"ఏమిటక్కయ్యగారూ, ఏం జరిగింది" అంటూ వచ్చాడు కృష్ణమూర్తి.

"ఇంకా ఏం జరగాలండీ చేతులు కడుక్కోవడానికి నీళ్లు పెట్టలేదు ఇదేమయినా పద్ధతిగా ఉందా? అడగండి మీ అన్నగార్ని" అంది.

"పద్ధతి, మర్యాదా ఇప్పుడు మీకు గుర్తు వచ్చాయా అక్కయ్యగారూ. నిశ్చితార్థం జరిగిన తర్వాత సంబంధం క్యాన్సిల్ చేసుకోవటం మీ మర్యాదా? ముందు కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం కాకుండా, అదనంగా కట్నం కానుకలు అడగడం మీ పద్ధతా? పెళ్లి భోజనానికి ఏం పదార్థాలు ఉండాలో చూచాయగా చెప్పడం సహజం. కాని, ఒక మనిషి తినలేనంత ఎక్కువ అయిటమ్స్ అమర్చాలనడం మీకు మర్యాదా? అయినా సరే అన్నిటికీ తలూపి అమర్చాం మేం. మీరడిగినవన్నీ లిస్టు రాసుకున్నాం మర్చిపోకుండా. చేతులు కడుక్కోడానికి నీళ్లు మీరడిగిన లిస్టులో ఉందో, లేదో చూసి చెబుతా నుండండి." అని జేబులోంచి లిస్టు లేసి చూసి, అక్కయ్యగారు మీరడిగినవే మేం అమర్చాం. చేతులు కడుక్కోడానికి నీళ్లు పెట్టాలని మీరడగ లేదు. అందుకే మేం పెట్టలేదు." అన్నాడు కృష్ణమూర్తి శాంతంగా.

"బాబూ తప్పయిపోయింది లెంపలేసుకుంటు న్నాను. ఈ ఒక్కటి కానిచ్చేయండి. మీకు చేతులెత్తి నమస్కరిస్తున్నాను" అంది శాంతమ్మ.

"అంత మాట అనకండి అక్కయ్యగారూ, మీ తప్పు మీకు తెలియాలనే మేం నీళ్లు ఏర్పాటు చేయలేదు. ట్యాంకు ఓపెన్ చెయ్యండిరా" అన్నాడు కృష్ణమూర్తి.

మిగిలిన ఫంక్షనంతా సక్రమంగా జరిగింది. అప్పగింతలు పూర్తయ్యాయి. శ్రావ్యను అత్త వారింటికి పంపించారు.

* * *

మురళి, సుందరి ఆటో దిగి లోపలికి వచ్చారు. సుందరి చేతుల్లో చంటి పిల్లాడిని చూసి ఆశ్చర్యపోయింది శాంతమ్మ.

"ఈ పిల్లాడెవరే?" అంది.

"నీ మనవడమ్మా. నువ్వు అమ్మమ్మ వయ్యావు" అంది సుందరి.

శాంతమ్మ మరింత ఆశ్చర్యపోతూ "మరి ఆ రోజు మీ రిద్దరూ అలా చెప్పారు?" అంది. చంటి పిల్లాడిని చేతుల్లోకి తీసుకుంటూ.

"అవునమ్మా, నీలో ఈ మార్పు రావాలనే నేను మీ అల్లుడు ఈ నాటకం ఆడాం. నీకు తెలియకుండా నేను మీ అల్లుడు తమ్ముడు కలిసి శ్రావ్యను చూడటానికి వెళ్లాం. శ్రావ్య పరిస్థితి చూసి నాకు చాలా జాలి వేసింది. వాళ్లమ్మగారు నన్ను బ్రతిమాలినంతగా అడిగారు. శ్రావ్య కళ్ల నీళ్లే పెట్టుకుంది. నిజానికి నాకు ఏమీ కాలేదు. ఈ ప్లాన్ అంతా మీ అల్లుడు గారే చెప్పారు, నేను కూడా చాలా బాగా నటించాను కదండీ." అంది సుందరి భర్తకేసి చూస్తూ. "చాల్లే సంతోషించాం" అన్నాడు మురళి.

శ్రావ్య వాళ్లిద్దరికీ మంచి నీళ్లందిస్తూ "నాకు మాత్రం చాలా బాధగా ఉంది అన్నయ్య గారూ" అంది.

"దేనికమ్మా" అన్నాడు మురళి.

మీరు, వదినగారు నా పెళ్లికి రానందుకు అంది శ్రావ్య.

"రావాలనే అనుకున్నాం అమ్మా. కాని అదే టైంకి నాకు డెలివరీ అయింది. అందుకనే రాలేకపోయాం" అంది సుందరి.

"ఇదిగో చెల్లెమ్మా మా మీద కోపం ఉంటే అదంతా నీ మేనల్లుడి మీద చూపించు. మరి నీ పెళ్లికి రాకుండా అడ్డుకున్నది వీడే కదా" అన్నాడు. కొడుకుని చూపిస్తూ.

ఆ మాటకు శాంతతో సహా అందరూ నవ్వేశారు. ❋

## అసలు రహస్యం

'సంతోషం' ఫేమ్ శ్రియా తన అందచందాలతో ప్రేక్షకులను కట్టిపడేసి మంచి నటిగా పేరుతెచ్చుకుంది. సాధారణంగా హీరోయిన్లు షాట్ గ్యాప్‌లో ఎవరోఒకరితో సుత్తికొడుతూనో లేక జర్నలిస్ట్‌లకు ఇంటర్వ్యూలు ఇస్తూనో బిజీగా ఉంటారట. కానీ శ్రియ మాత్రం అందుకు విరుద్ధంగా పరధ్యానంగా ఎప్పుడు ఏదో ఆలోచిస్తూ ఉంటుందట. ఈ పరధ్యానానికి కారణం ఆమె ప్రియుడు ఆర్యబబ్బురా?

## క్రేజ్ తగ్గిన భూమిక

హాట్ హీరోయిన్ భూమికకు అవకాశాలు సన్నగిల్లాయి. తెలుగులో భూమిక నటించిన వాసు, డబ్బింగ్ చిత్రం రోజాపూలు ఫ్లాప్ అవడంతో పాపం భూమికకు తెలుగులో డిమాండ్ తగ్గింది. ప్రస్తుతం భూమిక మహేష్‌బాబుతో ఒక్కడులో నటిస్తోంది. భూమిక తెలుగులో చేస్తున్న సినిమా ఇదొక్కటే.

